క్లుప్తంగా

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

తుంగతుర్తి : మండల పరిషత్ కార్యాలయంలో నేడు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ భీంసింగ్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

పిల్లలు పోషించడం లేదని తహసీల్దార్‌కు ఫిర్యాదు

మద్దిరాల : తమను తమ పిల్లలు పోషించడం లేదని మండల కేంద్రానికి చెందిన ఎల్లు లింగారెడ్డి, మండల పరిధిలోని పోలుమల్ల గ్రామానికి చెందిన గద్దె నాగమ్మలు వేర్వేరుగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో సోమవారం వారి కుమారులకు నోటీసులు పంపించినట్లు తహసీల్దార్ తెలిపారు.

టీఎస్‌వైఏ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా సాయితేజ



అర్వపల్లి : తెలంగాణ రాష్ట్ర స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా జాజిరెడ్డిగూడెంకు చెందిన రింగు సాయితేజ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం నియామకపత్రాన్ని సాయితేజకు తెలంగాణ స్టూడెంట్స్ యూత్ అసోసియేషన్ రాష్ట్ర ప్రసిడెంట్ రింగు రాంబాబు అందజేశారు. సాయితేజ గతంలో అనేక విద్యార్థి, ఉద్యమాలల్లో చురుకైన పాత్ర పోషించడంతో అతడిని రాష్ట్ర కోఆర్డినేటర్‌గా నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర కోఆర్డినేటర్ సాయితేజ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కోఆర్డినేటర్ పదవి అప్పగించిన రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు, యువతకు సంబంధించి అన్ని కార్యక్రమాలలో చురుకై న పాత్ర పోషిస్తున్నారని తెలిపారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత



బాధితుడిని పరామర్శిస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు కిరణ్‌కుమార్

మద్దిరాల : సోనియాగాంధీ విజయభేరి హాజరై తిరుగు ప్రయాణంలో ప్రమాదానికి గురైన మండలం పరధిలోని చెందిన కొమ్ము భిక్షం సోమవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని భిక్షం నివాసానికి వెళ్లి పరామర్శించాడు. అనంతరం ఆయనకు రూ.50వేల ఆర్థిక సాయం అందజేశారు. పరభుత్వం అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రభుత్వం ఉంచి అందే సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట యాదాద్రి జిల్లా ఎంపీటీసీ ఫోరం ఉపాధ్యక్షుడు ఆరే ప్రశాంత్‌గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటీకాల చిరంజీవి, సత్యనారయణ, రాహుల్‌రావు, యుగేందర్, దామోదర్, మహేందర్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

కోదాడ అర్బన్: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 21న చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమం కరపత్రాలను సోమవారం కోదాడలో ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, రామారావు, ప్రసాద్, గోపి, విజయ్, బాబురావు, టాజర్ వేణు పాల్గొన్నారు.

టీజీజేఎల్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్



సూర్యాపేటటౌన్ : తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీజేఎల్ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సూర్యాపేటకు చెందిన కర్నాటి శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. అలాగే రాష్ట్ర కౌన్సిలర్‌గా సీహెచ్.కృష్ణను ఎన్నుకున్నారు. శ్రీనివాస్ ప్రస్తుతం నేరేడుచర్ల జూనియర్ కళాశాలలో, కృష్ణ నడిగూడెం జూనియర్ కళాశాలలో లెక్చరర్లుగా పనిచేస్తున్నారు.

వసతుల కల్పనకు ముందుకురావాలి

మఠంపల్లి : మండలంలోని మట్టపల్లిలో గల శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఉన్న మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రంలో మౌలిక వసతుల కల్పనకు దాతలు ముందుకు రావాలని సత్రం కమిటీ అధ్యక్షుడు తోట వెంకయ్య, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు కోరారు. సోమవారం వారు సత్రంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో మాట్లాడారు. నాగేశ్వరరావు, విజయ, పాల్గొన్నారు.

ఖాళీగా వర్మీ కంపోస్టు షెడ్లు



నిరుపయోగంగా ఉన్న లక్ష్మణ్ నాయక్ తండాలోని సెగ్రిగేషన్ షెడ్



వట్టిఖమ్మంపహాడ్‌లో చెత్తను కాల్చేస్తున్న పంచాయతీ కార్మికులు

- కానరాని ఎరువుల తయారీ
- నీరు గారుతున్న ప్రభుత్వ లక్ష్యం

చివ్వెంల(సూర్యాపేట) : ప్రతి గ్రామ పంచాయతీలో డంపింగ్ యార్డుల్లో కంపోస్టు ఎరువు తయారు చేయాలనే లక్ష్యంతో నిర్మించిన కంపోస్టు షెడ్లు నిరుపయోగంగా మారాయి. మండలంలో 31 గ్రామ పంచాయతీల్లో 30కంపోస్టు షెడ్లు నిర్మించారు. ప్రతి రోజూ గ్రామాల్లో సేకరించిన చెత్తను కంపోస్టు షెడ్లకు తరలించి తడి, పోడి చెత్తను వేరు చేసి ఎరువు తయారు చేయాల్సి ఉండగా ఈ దిశగా చర్యలు చేపట్టడం లేదు. వర్మీకంపోస్టు తయారు చేయకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతుంది. కొన్ని పంచాయతీల్లో చెత్తను సేకరించడం లేదన ఆరోపణలు ఉన్నాయి.

మొదట్లో కంపోస్టు ఎరువు తయారీ

గ్రామాల్లో చెత్తను తడి, పోడిగా సేకరించి తడి చెత్తతో కంపోస్టు ఎరువు తయారు చేసేలా కంపోస్టు షెడ్లు నిర్మించారు. మండలంలో ఆరు గ్రామ పంచాయతీల్లో మాత్రమే ఎరువులు తయారు చేస్తుండగా మిగతా పంచాయతీల్లో పేరుకే ఎరువు తయారు చేస్తున్న ఆరోపణలు ఉన్నాయి. కంపోస్టు షెడ్లు నిర్మించిన మొదట్లో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు వర్మీ తయారీపై ప్రొజెక్టర్ ద్వారా అవగహన కల్పించారు. కాగా మండలంలోని జి.తిర్మలగిరి, ఎర్ర సూర్యాతండా, భీమ్లాతండా, మొగ్గయ్యగూడెం, బి.చందుపట్ల, సేవాలాల్ తండాల్లో వర్మీ తయారు చేసి నర్సరీలకు వినియోగిస్తున్న అధికారులు పేర్కొంటున్నారు

డంపింగ్ యార్డుల నిర్వహణ కరువు

మండలంలో డంపింగ్ యార్డుల నిర్వహణ సరిగా లేదని మండల వాసులు వాపోతున్నారు. గ్రామాల్లో రోజూ చెత్త సేకరణ సరిగా లేదన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఇంటి పరిసరాల్లో జమచేసిన చెత్తను కాల్చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వర్మీ కంపోస్టు ఎరువుల తయారీకి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

15 రోజులుగా చెత్త సేకరిస్తలేరు

15 రోజులుగా గ్రామంలో చెత్త సేకరణ చేయడం లేదు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సమాచారం ఇస్తే ట్రాక్టర్ రిపేరు ఉంటున్నారు. దీంతో ఇళ్లలో చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. అధికారుల వెంటనే స్పందించి సమస్య పరిష్కారించాలి.

– చెరుకుపల్లి కిరణ్ కుమార్, వట్టిఖమ్మంపహాడ్

ఎరువు తయారు చేసేలా చర్యలు

గ్రామాల్లో పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి వాటిని కంపోస్టు షెడ్లలో ఎరువులు తయారు చేయాలని ఆదేశాలు ఇచ్చాం. పలు గ్రామాల్లో తయారు చేసి నర్సరీలకు వినియోగిస్తున్నారు. అన్ని గ్రామాల్లో ఎరువు తయారు చేసేలా చర్యలు తీసుకుంటాం

– టీ గోపి, ఎంపీఓ, చివ్వెంల

షీ టీం, సైబర్ నేరాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ ప్రవీణ్

తుంగతుర్తి : మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో సోమవారం స్థానిక ఎస్‌ఐ ప్రవీణ్ విద్యార్థులకు షీటీం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు సైబర్ నేరాల బారిన పడకుండా తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అపరిచి వ్యక్తులు ఫోన్‌చేసి ఏటీఎం ఫిన్ నంబర్లు, ఓటీపీలు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం షీటీం, మహిళల భద్రత, 100డయల్, సోషల్ మీడియా, ఓటీపీ ఫ్రాడ్స్, సైబర్‌నేరాలు, టోల్ ఫ్రీ నంబర్ 1930 గురించి, సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాల గురించి, విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పోలీస్ కళాబృందంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీ టీం, ఏఎస్‌ఐ పాండునాయక్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ స్రవంతి, పోలీస్ సిబ్బంది యల్లారెడ్డి, యల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు నమోదులో బీఎల్‌ఓల పాత్ర కీలకం



అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : ఓటరు నమోదులో బీఎల్‌ఓల పాత్ర కీలకమైనదని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బీఎల్‌ఓలకు ఓటరు నమోదుపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అవగహన కల్పించారు. అర్హులైన 18ఏళ్లు నిండిన వారు ఆయా గ్రామాల్లోని బీఎల్‌ఓలకు తమ దరఖాస్తులను అందజేసి ఓటు హక్కును పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమావత్ రమేష్, రవీందర్, ఆయా గ్రామాల బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లల గుర్తింపునకు సర్వే



అర్వపల్లి : సీతారాంపురంలో సర్వే చేస్తున్న సీఆర్‌పీ జానయ్య



నాగారం : హరిశ్చంద్రతండాలో సర్వే చేస్తున్న సీఆర్పీ

అర్వపల్లి : బడి బయట, మధ్యలో మానేసిన పిల్లల గుర్తింపును జాజిరెడ్డిగూడెం మండలంలోని సీతారాంపురం, బొల్లంపల్లి గ్రామాల్లో సోమవారం జాజిరెడ్డిగూడెం జెడ్పీహెచ్ఎస్ క్లస్టర్ సీఆర్‌పీ ఉల్లెందుల జానయ్య ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో బడి బయట పిల్లల కోసం నెల రోజుల పాటు సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. బడి ఈడు, మధ్యలో బడి మానేసిన పిల్లలను గుర్తించి సమీపంలోని పాఠశాలల్లో చేర్పించనున్నట్లు తెలిపారు.

నాగారం : మండల పరిధిలోని మామిడిపల్లి, హరిశ్చంద్రతండాల్లో బడి బయట ఉండే పిల్లల గుర్తించేందుకు క్లస్టర్ సీఆర్పీలు సోమవారం ఇంటింటి సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన పిల్లలను గుర్తించడంతో పాటు పాఠశాలలకు వెళ్లని వారిని గుర్తించి పాఠశాలల్లో చేర్పించడానికి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బడిబయట పిల్లల్ని, మధ్యలో బడిమానేసిన పిల్లల, నెలరోజులకు పైగా తరగతులకు హాజరుగాక పోయినా పిల్లల వివరాలను తెలుసుకోని ప్రబంద్ పోర్టల్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు స్వామిగౌడ్, హరిప్రసాద్, ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నాగారం : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట నియోజకవర్గం నుంచి మూడోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని సోమవారం నాగారం మండల పేర బోయినగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సూర్యాపేటలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువాలతో సన్మానించారు. అనంతరం పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, తీగుళ్ల ప్రశాంత్, కడారి సత్తయ్య, దొడ్డి ప్రేమయ్య, లింగమల్లు, సుకుమార్, సంతోష్, మధు తదితరులు పాల్గొన్నారు.



జగదీశ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

అర్వపల్లిలో సెమీ క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

అర్వపల్లి : అర్వపల్లిలోని మెస్సియా ప్రార్థన మందిరంలో సోమవారం మండల పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. క్రిస్మస్ పండుగ ప్రాధాన్యతను పాస్టర్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ నియోజకవర్గ చైర్మన్ కేలోతు చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు సీహెచ్.దామోదర్‌పాల్, గౌరవాధ్యక్షుడు దానియేలు, ఉపాధ్యక్షుడు జాషువ, యాకోబు, యేసుపాదం, యేసురత్నం, జీవరత్నం, భిక్షమయ్య, మాణిక్యం, ఎజ్రా, ప్రసాద్, క్రైస్తవులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు



జాజిరెడ్డిగూడెం దేవాలయంలో కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ నిర్వహించారు. ఆ తర్వాత ప్రత్యేక పూజలు చేశారు. భానుపురి శ్రీనివాస భజనమండలి ఆధ్వర్యంలో భజనలు, మహిళలచే కోలాటాలు నిర్వహించారు. అలాగే మహిళలు కుంకుమ పూజలు చేశారు. ఆ తర్వాత భక్తులు భజనలు, కీర్తనలతో స్వామిని స్మరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, పాల్గొన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు

మద్దిరాల : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అమీన్ సింగ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్ని మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ కార్యాలయంలో ఫిర్యాదు చేయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరికి అయోధ్య రామయ్య తలంబ్రాలు

తిరుమలగిరి (తుంగతుర్తి) : అయోధ్యలో రామమందిరం నిర్మాణంలో భాగంగా శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అయోధ్య శ్రీరాముడి తలంబ్రాల శోభాయాత్ర తిరుమలగిరికి చేరింది. ఈ సందర్భంగా తిరుమలగిరిలో భక్తులు శోభాయాత్రకు ఘన స్వాగతం పలికారు. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఊరేగింపుగా వెళ్లారు. జనవరి 1వ తేదీ నుండి మండలంలోని అన్ని గ్రామాలకు ప్రతి ఇంటికి తలంబ్రాలు చేరే విధంగా చూస్తామని నిర్వాహకులు తెలిపారు.



మంగళహారతులతో స్వాగతం పలికిన భక్తులు

వైభవంగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం సుబ్రహ్మణ్య స్వామి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు చేశారు. కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు పట్టణంలోని పేద ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నూతనకల్ : మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామానికి చెందిన ఉగ్గిడి గంగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులకు సర్పంచ్ చూడి లింగారెడ్డి నిత్యావసర వస్తువులు, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుర్వయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కృతజ్ఞతతో మోకాళ్లపై ప్రార్థన

భానుపురి (సూర్యాపేట) : ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట శాసన సభ్యుడిగా జగదీశ్‌రెడ్డి గెలుపొందిన సందర్భంగా తమిళనాడులోని వేలంగిని మేరీమాత దేవాలయంలో సూర్యాపేట టీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకులు పూర్ణా శశికాంత్ ఫాదర్ జోసెఫ్‌తో కృతజ్ఞత ప్రార్థన చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో అత్యధిక మంది విశ్వసించే దేవాలయం వేలంగిని అని, ఇక్కడ ఏ కోరిక కోరుకున్న తప్పకుండా నెరవేరుతుందని తెలిసి జూన్ మాసంలో ఇక్కడికి వచ్చామన్నారు. దేవుడి కృపతో గెలిచిన తరువాత ఇక్కడికి వచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కిలోమీటర్‌కు పైగా మోకాళ్లపై నడిచి ప్రార్థించినట్లు తెలిపారు.

సదస్సును జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న తులసీదాసు

భానుపురి (సూర్యాపేట) : జనవరి 8వ తేదీన నల్గొండలో నిర్వహించనున్న ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ సదస్సును జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు కత్తుల తులసీదాస్ కోరారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మేడి పాపన్న నాయకత్వంలో ప్రతి గ్రామంలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల్లో ఏబీసీడీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు పోరాటం చేస్తామన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పడిదల రవికుమార్, రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు చింత బాబు మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ అంబేద్కర్, ఉపాధ్యక్షుడు కనుక జానయ్య, ప్రధాన కార్యదర్శి పల్లేటి లక్ష్మణ్, నల్గొండ జిల్లా ఇన్చార్జి సైదులు, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కూరల రమేష్, నాయకులు పెంటయ్య, కాటయ్య, నరసింహం, రంజిత్, అంజయ్య, గురువయ్య, హుస్సేన్, నాగరాజు, రాజశేఖర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌కు మహర్దశ



అర్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



మన ఊరు-మన బడిలో నిర్మించిన కిచెన్‌షెడ్, ఇతర పనులు

- అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.27లక్షలు మంజూరు
- ఇప్పటికే మన ఊరు -మనబడి కింద సాగుతున్న పనులు
- పాఠశాలలో తీరనున్న ప్రధాన సమస్యలు

అర్వపల్లి : ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఇప్పటికే మన ఊరు- మన బడి పథకం ద్వారా పాఠశాలల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. తొమ్మిది, పదో తరగతుల్లో విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుని సమగ్రశిక్షా పథకం నుంచి ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు రూ.27లక్షలు నిధులు మంజూరు చేసింది.

అదనపు గదుల నిర్మాణం..

అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్‌లో 400మంది పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. దీంతో గదుల కొరత లేకుండా మరో రెండు తరగతి గదుల నిర్మాణానికి రూ.27లక్షల సమగ్ర శిక్షా నుంచి మంజూరు చేశారు. ఒక్కో అదనపు తరగతి గదికి రూ.13.50లక్షల చొప్పున మంజూరయ్యాయి. త్వరలో నిర్మాణ పనులను మొదలు పెట్టి వచ్చే విద్యాసంవత్సరం నాటికి పూర్తిగా వినియోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రణాళికలు రూపొందిస్తున్నారు. నిర్మాణ పనులను తెలంగాణ రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ పర్యవేక్షించనుంది. పాఠశాలలో ఇప్పటికే మన ఊరు -మన బడి పథకం కింద కిచెన్ షెడ్, నీటి సంపులు, బాలురు, బాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. దీంతో పాఠశాలలోని ప్రధాన సమస్యలు తీరనున్నాయి.

ఇబ్బందులు తీరనున్నాయి



మాపాఠశాలలో అదనపు గదుల నిర్మాణానికి నిధులు మంజూరు కావడంపై సంతోషంగా ఉంది. ఈ గదులు నిర్మిస్తే ఇబ్బందులు తీరనున్నాయి. పాఠశాలలో కొత్తగా నిర్మించిన కిచెన్ షెడ్‌ను వినియోగంలోకి తేవాలి.

– ఎ.నవనీత్‌కుమార్, విద్యార్థి, 9వ తరగతి

వసతులు సమకూరుతున్నాయి



అర్వపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో అత్యధికంగా 400మంది పిల్లలు ఉన్నారు. ఈ పిల్లల సంఖ్యకనుగుణంగా అన్ని వసతులు సమకూరుతున్నాయి. ఇప్పటికే 'మన ఊరు– మన బడి'ద్వారా వివిధ పనులు చేపడుతున్నారు. దీనికి తోడు సమగ్రశిక్షా ద్వారా అదనపు గదుల నిర్మాణానికి రూ. 27లక్షలు మంజూరయ్యాయి.

– సీహెచ్ నర్సయ్య, ఇన్‌చార్జ్‌హెచ్‌ఎం

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న సిరి ఫౌండేషన్ చైర్మన్ గోపి

చిలుకూరు : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి అన్నారు. సోమవారం మండలంలోని బేతవోలు గ్రామంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంటలకు రసాయన మందులు వినియోగిస్తుండడంతో ప్రజలకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. చిరుధాన్యాలు అయిన రాగులు, సజ్జలు, కొర్రలు, జొన్నలు తినాలన్నారు. చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతులు బెల్లంకొండ అంజయ్య, రాజు, గురుస్వామి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సాగుదారులకే రైతుబంధు ఇవ్వాలి

నేరేడుచర్ల : గ్రామీణ ప్రాంతాల్లో కేవలం వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతులకే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు అన్నారు. సోమవారం నేరేడుచర్లలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం భూస్వాములు, బడా నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలకు కూడా రైతుబంధు అందించడంతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఆరోపించారు. ఆయన వెంట సీపీఐ మండల కార్యదర్శి సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను ఉన్నారు.

పోటు శ్రీనివాసరావు మృతి బాధాకరం

మునగాల : మండలంలోని కొక్కిరేణిలో సీపీఎం సీనియర్ నాయకుడు పోటు పుల్లయ్య కుమారుడు పోటు శ్రీనివాసరావు మృతి చెందడం బాధాకరమని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దేవరం వెంకటరెడ్డి అన్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాసరావు సోమవారం రాత్రి మృతిచెందారు. దీంతో పలువురు పార్టీ నాయకులు మృతదేహంపై ఎర్ర జెండా ఉంచి ఘనంగా నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి చందా చంద్రయ్య, గ్రామ శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, గ్రామసర్పంచ్ కామళ్ల బుచ్చమ్మ, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, వెలిదెండ గ్రామసర్పంచ్ ఆదూరి పద్మ, నాయకులు మట్టపల్లి రావు, విద్యాసాగర్‌రావు, భిక్షం, సోమయ్య, వెంకటయ్య, సైదులు, గురుమూర్తి, ములకలపల్లి నాగరాజు, నిడిగొండ శంభయ్య ఉన్నారు.